తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
22 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 184
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## అందరికీ రైతు భరోసా ఇవ్వాల్సిందే..

- కోతలు పెట్టి భూమితో ఉన్న అనుబంధాన్ని తుంచేస్తారా?

హైదరాబాద్
రాష్ట్ర ప్రభుత్వ విధానం చూస్తుంటే రైతు భరోసాకు కోతలు పెట్టే సూచనలు కనిపిస్తున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తిని పెంచేందుకు అందరికీ రైతు భరోసా -మిగతా 2 లో

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు





రాళ్ళ, గుట్టలకూ రైతుభరోసా ఇద్దామా?

- రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు
- ప్రతిపక్షనేత అసెంబ్లీకి వస్తే కడిగేద్దామనే ఉన్నాం
- 80వేల పుస్తకాలు చదివిన మేధస్సుతో 'కూలేశ్వరం' కట్టారు
- రూ.22వేల కోట్లను ఇలాగే అనర్హులకు కట్టబెట్టారు
- చట్టం ముందు నిలబెడతాం
- అసెంబ్లీలో బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్


తరంగాలు -హైదరాబాద్
పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై ఆపార్టీ నేతలు సిగ్గుపడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తొమ్మిదిన్నరేండ్ల ఆపార్టీ-మిగతా 2 లో



## సంబంధాల బలోపేతమే లక్ష్యం

- కువైట్ పర్యటనలో ప్రధాని మోడీ

తరంగాలు కువైట్
భారత ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం కువైట్ చేరుకున్నారు. 1981లో ప్రధానిగా ఉన్న సమయంలో ఇందిరాగాంధీ కువైట్‌ని సందర్శించారు. 2009లో భారత ఉప రాష్ట్రపతి -మిగతా 2 లో



## బీమాపై జిఎస్‌టి తగ్గింపు వాయిదా

- సెకండ్‌హ్యాండ్ కార్లపై 18 శాతం పన్ను
- జిఎస్‌టి కౌన్సిల్‌లో నిర్ణయం
- పాప్‌కార్న్‌పై మూడు రకాల పన్నులు


న్యూఢిల్లీ తరంగాలు
జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపు అంశాన్ని జిఎస్‌టి కౌన్సిల్ వాయిదా వేసింది. శనివారం జైసల్మేర్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన -మిగతా 2 లో

## అభిమానుల కోసం ఎంత దూరమైనా వెళ్తా



- నాకు మానవత్వం లేదనడం సరికాదు
- రోడ్ షో చేయలేదు..
- ఏ పోలీస్ అధికారీ నాకు చెప్పలేదు..
- థియేటర్ నాకు దేవాలయంలాంటిది
- అభిమానుల కోసం ఎంత దూరమైనా వెళ్తా
- నాకూ ఆ వయస్సున్న కొడుకు ఉన్నాడు.. నేనూ బాధపడుతున్నా
- నా వ్యక్తిత్వాన్ని కించపరచడం బాధగా ఉంది.
- నూటికి నూరు శాతం అన్నీ తప్పుడు ఆరోపణలే.. సినీ నటుడు అల్లు అర్జున్

తరంగాలు-హైదరాబాద్
నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని దిగజార్చేలా చేస్తున్న ఆరోపణలను మనసుకి తీసుకోలేకపోతున్నాను' -మిగతా 2 లో



## భూభారతి కాదు భూహారతి

తెలంగాణ రైతుకు రక్షణ కవచం ధరణి : మండలిలో కవిత

హైదరాబాద్‌తరంగాలు
భూభారతి బిల్లుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూములకు భూహారతి పాడుతుందని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ రైతులకు రక్షణ కవచంగా ధరణి ఉందనీ, దాన్ని రద్దు చేయడం వల్ల రైతులు -మిగతా 2 లో



## శాసనసభ నిర్ణయం మేరకే 'రైతు భరోసా'

పంట సాయంపై సలహాలు, సూచనలు ఇవ్వండి
కోతలు విధిస్తామని తాము చెప్పలేదు
'రైతు భరోసా' పై స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల

-హైదరాబాద్
పంట పెట్టుబడి సాయం అందించే విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనసభ్యులను కోరారు. 'రైతు భరోసా'లో కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు విధిస్తున్నట్టు -మిగతా 2 లో



## 25, 26 తేదీల్లో రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి పర్యటన

- పోలీసు శాఖ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్త్ చేయాలి
- ఉన్నత స్థాయి అధికారులతో సీఎస్ సమీక్ష

తరంగాలు-హైదరాబాద్
భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ నెల 25,26న రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపరాష్ట్రపతి తన పర్యటనలో భాగంగా 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి ఐసీఏఆర్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శిస్తారనీ, అక్కడే సేంద్రీయ విధానంలో సాగు చేస్తున్న -మిగతా 2 లో

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

(మొదటి తరువాయి)

పాలన దోపిడీలు, దౌర్జన్యాలు, నిర్బంధాలతోనే సాగిందని విమర్శించారు. 80వేల పుస్తకాలు చదివిన అపర మేథావి, ప్రతిపక్షనేత అసెంబ్లీకి వచ్చి, తన జ్ఞానాన్ని ఎందుకు తెలంగాణ ప్రజలకు పంచట్లేదని ప్రశ్నించారు. ఆ పుస్తకాలు చదివి, లక్షల కోట్లు ఖర్చు చేసి 'కూలేశ్వరం' కట్టారని ఎద్దేవా చేశారు. పదేండ్లలో రాష్ట్రంలోని అన్ని వనరుల్ని దోపిడీ చేశారనీ, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్టు నిర్ణయాలు తీసుకొని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. ఇలాంటి అర్థిక నేరగాళ్లను ఉరి తీసినా తప్పులేదనీ, దుబారు వంటి దేశాల్లో వాళ్లను బహిరంగంగానే ఉరి తీస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్ప వ్యవధి చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఏకబిగిన దాదాపు గంటన్నరపాటు ప్రసంగించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సహా ఎవర్నీ వదల్లేదు. అధికారంలో ఉన్నప్పుడు వారు తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారనీ, రిజర్వుబ్యాంకు సహా ఆర్థిక సంస్థలన్నింటినీ మోసం చేసి, వేలకోట్లు దోచుకున్నారంటూ ఆయా గణాంకాలతో సహా వివరించారు. ఆ సమయంలో సభలోనే ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ ఎదురుదాడి చేసేందుకు ప్రయత్నించగా, స్పీకర్ అనుమతించలేదు. ఓ దశలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే తారకరామారావు 'ఈ కామెడీ షో ఏంటి అధ్యక్షా' అనడం వినిపించింది. ప్రతిపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే, ఆయన చేసిన అరాచకాలన్నింటినీ చెప్పి, కడిగి పారేయాలని ఏడాదిగా ఎదురు చూస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సభకు వస్తే, చేసిన తప్పులకు సమాధానాలు ఎక్కడ చెప్పాల్సి వస్తుందో అని ఆయన ముఖం చాటేస్తున్నారని విమర్శించారు.

**రైతు భరోసాపై అనుమానాలొద్దు**

రైతు భరోసాపై రాష్ట్ర రైతాంగం ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే గత పాలకులు ఇచ్చినట్టు రాళ్లు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వాలో వద్దో సూచించాలని ప్రతిపక్ష పార్టీలను కోరారు. దీనిపై ప్రధాన ప్రతిపక్షం సలహాలు తీసుకుని విధివిధానాలు రూపొందించి, ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నామనీ, రాజకీయాల కోసం వారు సభలో నానా అల్లరి చేసినా, కనీసం స్పీకర్‌కు రాతపూర్వకంగా సలహాలు, సూచనలు ఇస్తే, వాటిని పరిశీలించి, నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

**రాళ్లు, గుట్టలకూ ఇద్దామా?**

బీఆర్ఎస్ హయాంలో రైతు బంధు ఉద్దేశం పెట్టుబడి సాయం పథకమనీ, గడచిన పదేండ్లలో రూ.72,817 కోట్లు దీనికోసం ఖర్చు చేశారని సీఎం వివరించారు. వీటిలో రూ.22 వేల కోట్ల ప్రభుత్వ సంపదను సాగులో లేని భూములు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం కోసం సేకరించిన భూములు, దొంగ పాస్‌బుక్కులు సృష్టించిన వారికి, క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు, అనర్హులకు ఆయాచిత లబ్ది చేకూర్చారని ఆక్షేపించారు. ఇప్పుడు కూడా రైతు భరోసాను అలాగే ఇద్దామా%ొ% అని ప్రతిపక్షాలను ఉద్దేశించి అడిగారు. గతంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ రహదారికి, ఆమన్‌గల్ ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు కూడా రైతు బంధు ఇచ్చారని గుర్తుచేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల 50కి.మీ పరిధిలో 70 నుంచి 80శాతం వ్యవసాయం చేయడం లేదనీ, కానీ మూడు కోట్ల ఎకరాలకు రైతుబంధు డబ్బులు చెల్లించారని విమర్శించారు. రైతుబంధు రూపంలో వేలాది కోట్లు కొల్లగొట్టారని చెప్పారు. తమ ప్రభుత్వ లక్ష్యం చివరి పేదవాడికి కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందజేయడమేననీ, వాళ్లు ఇచ్చారు కాబట్టి మమ్మల్నీ అందరికీ ఇవ్వాలంటూ, వాళ్లనే ఆదర్శంగా తీసుకోమంటున్నారని ఎద్దేవా చేశారు

# అందరికీ రైతు భరోసా ఇవ్వాల్సిందే..

(మొదటి తరువాయి)

ఇవ్వాలని డిమాండ్ సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని శాసనసభలో రైతు భరోసా స్వల్పకాలిక చర్చపై ఆయన మాట్లాడారు. పాన్‌కార్డు, ఐటీ చెల్లిస్తున్న వారికి, పోడు రైతులకు, పత్తి, కంది పంటల కాల పరిమితి ఎనిమిది నెలలు కాబట్టి వారికి రైతు భరోసా ఇస్తారా? కోత పెడతారా? చెప్పాలని డిమాండ్ చేశారు. వారికి భూమితో ఉన్న అనుబంధాన్ని తుంచేస్తారా? అని ప్రశ్నించారు. రైతు భరోసా స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందుకు రైతుబంధుపై కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ప్రచారం చేసిందని విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కండ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని చెప్పారు. వందల ఎకరా లున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని తమపై దుష్ప్రచారం చేశార న్నారు. 'నూటికి 95శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్దిదారులు ఐదెకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే. 7.28 శాతం మంది ఐదు నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నారు. పదెకరాలపై ఉన్నవారు కేవలం 1.39 శాతమే. 25 ఎకరాలున్నవారు 0.9 శాతం' అని అన్నారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. అందులో 80శాతం మంది లబ్దిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారనీ, 70 శాతం రైతుబంధు పైసలు వారి ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామన్నారు. ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందనీ, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని ఆయన సూచించారు.

**రాజీనామాకు సిద్ధం**

వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసి వెంటనే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ప్రభుత్వానికి కేటీఆర్ సవాల్ విసిరారు. రుణమాఫీ కోసం రూ. 49,500 కోట్లు చెప్పి చివరకు రూ. 26వేల కోట్లకు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. రుణమాఫీ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతుకు, భూయజమానికి రైతుబంధు ఇస్తామన్నారు. తప్పకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతుభరోసాకు బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు కేటాయించారనీ, 70 లక్షల మంది రైతన్నలకు రూ. 23 వేల కోట్లు కావాలని గుర్తు చేశారు. రైతుబంధు కోతలకు సిద్ధపడ్డ తర్వాతనే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. మంత్రివర్గ ఉపసంఘం వేసి టైంపాస్ చేస్తున్నారని విమర్శించారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినట్టే%ొ%యాసంగికి కూడా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండారెడ్డిపల్లి, కొడంగల్, సిరిసిల్ల పోదామా? ఏ ఒక్క ఊర్లో అయినా 100 శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపించాలని సవాల్ విసిరారు.

# బీమాపై జిఎస్‌టి తగ్గింపు వాయిదా

(మొదటి తరువాయి)

55వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రస్తుతం బీమా ఉత్పత్తులపై 18 శాతం పన్ను రేటు అమల్లో ఉంది. ఇది చాలా ఎక్కువని.. ముఖ్యంగా ప్రజలను బీమాకు దూరం చేసేలా పన్ను విధానం ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. తాజా కౌన్సిల్‌లో దీనిపై ఆరంభంలోనే చర్చించారు. మరింత లోతైన చర్చ అవసరమని పలువురు సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఈ నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు మంత్రుల బృందానికి నేతృత్వం వహించిన బీహార్ డిప్యూటీ సిఎం సామ్రాట్ చౌదరి తెలిపారు. రూ.5 లక్షల వరకూ సీనియర్ సిటిజన్ల ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీపై జిఎస్‌టిని ఐదు శాతానికి తగ్గించాలని సామ్రాట్ చౌదరి బృందం ప్రతిపాదించింది. జనవరిలో మరోమారు మంత్రుల బృందం సమావేశం అవుతుందన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్, వ్యక్తిగత బీమా పాలసీ లేదా సీనియర్ సిటిజన్ల బీమా పాలసీ తదితర అంశాలపై మరోసారి చర్చిస్తామన్నారు. బీమా పాలసీల ప్రీమియంలపై జిఎస్‌టి తగ్గించడం వల్ల తమ ఆదాయం పడిపోతుందని పలు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారని చౌదరి తెలిపారు. రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమాపై 18 శాతం జిఎస్‌టి రేటు యధాతథంగా కొనసాగుతుంది. దీంతో సామాన్యులకు మరోసారి నిరాశే ఎదురైంది. పాప్‌కార్న్‌పై మూడు రకాల పన్ను రేట్లను అమలు చేయాలని జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయించడం విశేషం. రుచిని బట్టి రేటు ఉంటుందని తెలిపింది. సాల్ట్ లేదా మసాలా పాప్ కార్న్ ప్యాక్ చేయకుండా అమ్మితే దానిపై 5 శాతం జిఎస్‌టి పడనుంది. ఇక ప్యాక్ చేసి అమ్మితే 12 శాతం, షుగర్ కలిపిన పాప్ కార్న్ అయితే 18 శాతం జిఎస్‌టి వసూలు చేయాలని నిర్ణయించారు. జిఎస్‌టి రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం 148 వస్తువుల రేట్లను హేతుబద్ధీకరించాలని ప్రతిపాదించింది. అందులో సిగరెట్లు, శీతల పానీయాలు, పొగాకు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రస్తుతం వీటిపై ఉన్న 28 శాతం జిఎస్‌టిని 35 శాతానికి చేర్చాలన్న కీలక ప్రతిపాదనపై కౌన్సిల్‌లో చర్చించినట్లు సమాచారం. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై విధిస్తున్న 18 శాతం జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై నిర్ణయం వాయిదా వేయాలని కౌన్సిల్ భావించింది. పెట్రోల్, డీజిల్ చిన్న కార్లపై ప్రస్తుతం ఉన్న 12 శాతం జిఎస్‌టిని 18 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. పాత ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రస్తుతం పెద్ద కార్లకు 18 శాతం జిఎస్‌టి వర్తిస్తోంది. ప్రస్తుతం జిఎస్‌టితో 5, 12, 18, 28 పన్ను శ్లాబులు ఉన్నాయి. కొత్తగా 35 శాతం శ్లాబ్‌ను తీసుకురావాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. హానికర ఉత్పత్తులకు ఈ శ్లాబు రేటును వర్తింపజేయాలని పేర్కొంది. ఫోర్టిఫైడ్ బియ్యంపై జిఎస్‌టి 5 శాతానికి తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయించింది. జన్యు చికిత్సలకు పన్ను మినహాయింపునిచ్చింది. రుణ గ్రహీతలపై బ్యాంకులు, బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బిఎఫ్‌సిలు) వేసే జరిమానాలపై జిఎస్‌టిని ఎత్తివేశారు.

# శాసనసభ నిర్ణయం మేరకే 'రైతు భరోసా'

(మొదటి తరువాయి)

పతిపక్ష సభ్యులు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అందులో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. శనివారం హైదరాబాద్ లోని శాసనసభలో రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ఆయన ప్రారంభించారు. 'మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధి, విధానాలే సభ ముందు ఉంచాం. బీఆర్ఎస్ చెప్పిందే అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. అది తప్పుడు ప్రచారమే. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం. పత్తి, చెరుకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధి,విధానాలను నిర్ణయిస్తాం' అని చెప్పారు. కాంగ్రెస్ సభ్యులు విజయరమాణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో క్వింటాల్‌కు 15 కేజీల తరుగు తీసి రైతులను దోపిడీ చేశారని విమర్శించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చిన రైతులను ఆదుకుంటున్నదని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 72శాతం మందికి రుణమాఫీ పూర్తి అయిందన్నారు.

# సంబంధాల బలోపేతమే లక్ష్యం

(మొదటి తరువాయి)

హమీద్ అన్సారీ ఈ పశ్చిమాసియా దేశాన్ని సందర్శించారు. దాదాపు 43 ఏళ్ల తర్వాత కువైట్‌లో పర్యటించిన రెండవ ప్రధానిగా మోడీ నిలిచారు. కువైట్ అమీర్ షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జాబర్ అల్ –సబా ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ పర్యటించనున్నారు. మోడీ రెండు రోజుల పర్యటనలో కువైట్ ప్రధాని, ఆ దేశ యువరాజు సబా అల్ – ఖలిద్ అల్ సబాతో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విద్యుత్, సంస్కృతులపై, ప్రజల మధ్య సంబంధాలపై ఇరువురు ప్రధానులు చర్చించుకోనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మోడీ భారతీయ బ్లూ కాలర్ కార్మికులు ఉన్న లేబర్ క్యాంప్‌ను కూడా సందర్శించనున్నారు. మోడీ పర్యటన ఇరు దేశాల మధ్య కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. రామాయణ, మహాభారతాలను అరబిక్‌లోకి అనువదించిన అబ్దుల్లా అల్ బరౌన్, వాటిని ప్రచురించిన అబ్దుల్ లతీఫ్ అల్ నసీఫ్‌లను మోడీ శనివారం కలుసుకున్నారు. ఇరు దేశాల మధ్య భవిష్యత్తుల్లో భాగస్వామ్యానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించు కోవడానికి ఈ పర్యటన ఒక అవకాశం కల్పించిందని మోడీ ఢిల్లీ నుండి బయలుదేరడానికి ముందుగా వ్యాఖ్యానించారు. కువైట్‌లో భారతీయులు 21శాతంగా వున్నారు. అక్కడి కార్మిక శక్తిలో 30శాతం మంది భారతీయులే.

## అభిమానుల కోసం ఎంత దూరమైనా వెళ్తా

(మొదటి తరువాయి)

అని హీరో అల్లుఅర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందంటూ భావోద్వేగానికి గురయ్యారు. అల్లుఅర్జున్ మాట్లాడుతూ, 'సినిమా రిలీజ్ టైమ్‌లో థియేటర్ యాజమాన్యం, పోలీసులు, మా వాళ్ళు.. ఇలా అందరూ ఓ మంచి ఇంటెన్షన్‌తోనే ఉన్నప్పటికీ అనుకోకుండా ఈ ఘటన జరిగింది. ఇది కావాలని ఎవ్వరూ చేసింది కాదు. ఓ యాక్సిడెంట్ మాత్రమే. అయితే ఈ విషయంలో నాపై చేసినవ్నీ తప్పుడు ఆరోపణలే. నేను థియేటర్ దగ్గర ఎలాంటి రోడ్ షో చేయలేదు. విపరీతమైన జనం కారణంగా థియేటర్‌కి కొంచెం దూరంలో నా కారు ఆగిపోయింది. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు చెబితేనే, నేను బయటకు వచ్చి చేతులు ఊపాను. రేవతి చనిపోయినట్టుగాని, ఆమె కొడుకు చావు బతుకుల్లో ఉన్నట్టుగానీ ఏ పోలీస్ అధికారి నాకు చెప్పలేదు. థియేటర్ బయట చాలా పెద్ద క్రౌడ్ ఉందని, మీరు ఇక్కడ్నుంచి వెళ్తే బాగుంటుందని మా వాళ్ళు చెబితే, వెంటనే అక్కడ్నుంచి వెళ్ళిపోయాను. జరిగిన ఘటన గురించి నాకు తరువాత రోజు తెలిసి, చాలా బాధపడ్డాను. బాధితులను కలవమని మా బన్నీవాసుకి చెప్పాను. నేనూ వెళ్ళాలని సిద్ధమయ్యాను. హాస్పిటల్‌కి వెళ్ళిన బన్నీవాసు అక్కడి పరిస్థితి చెప్పి, నాపై కేసు నమోదు చేశారని చెప్పాడు. దీంతో లీగల్‌గా అక్కడికి వెళ్ళడానికి సాధ్యపడలేదు. అందుకే వెంటనే బాధిత కుటుంబానికి అండగా ఉంటానని చెబుతూ వీడియోని రిలీజ్ చేశా. హాస్పిటల్‌లో ఉన్న బాబు శ్రీతేజ్ పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు మా వాళ్ళతో కనుక్కుంటున్నా. మా నాన్నని, దర్శకుడు సుకుమార్‌ని.. ఇలా మావాళ్ళని పంపాలని ప్రయత్నించా. కానీ కేసు వలన వాళ్ళు హాస్పిటల్‌కి వెళ్ళలేకపోయారు. హాస్పిటల్‌కి మేం వెళ్ళలేనంత మాత్రానా మేం అస్సలు బాధపడటం లేదంటే ఎలా?, నా అభిమానులే కాదు.. ఏ హీరో అభిమానులకూ ఏమైనా జరిగితే వెంటనే ఆదుకుంటా.. ఎంత దూరమైన సరే వెళ్ళి పరామర్శిస్తా.. అలాంటిది నా అభిమాని కుటుంబానికి ఇలా జరిగిందంటే నేనెలా సంతోషంగా ఉంటాను?, అసలు నేను సినిమాలు చేసేదే వాళ్ళ కోసం. థియేటర్లను నేను దేవాలయంగా భావిస్తా. థియేటర్లకి వచ్చే నా అభిమానులకు, ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలనేదే నా తపన. థియేటర్ దగ్గర ఘటన జరిగినప్పుడు నా వెంట నా బాబు, పాప ఉన్నారు. 'పుష్ప2ః సినిమా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్పగా ఆడుతుంది. ఎన్నో చోట్ల సక్సెస్‌మీట్ ఫంక్షన్లు చేయాలనుకున్నాం. జరిగిన ఘటన దృష్ట్యా వీటిని వద్దనుకున్నాం. తెలుగువాళ్ళ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని నేను ప్రయత్నం చేస్తుంటే, తప్పుడు ఆరోపణలతో నా వ్యక్తిత్వాన్ని దిగజార్చుతూ మనల్ని మనమే కిందకు లాక్కోవడం బాధగా ఉంది. నాపై చేస్తున్న ఆరోపణలన్ని నూటికి నూరు శాతం అవాస్తవం' అని చెప్పారు.

## భూభారతి కాదు భూహారతి

(మొదటి తరువాయి)

తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనమండలిలో శనివారం భూభారతి బిల్లుపై చర్చ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమాత పోర్టల్ భూమేతకు దారి తీస్తుందని ఆరోపించారు. భూభారతి తిరోగమన చర్య అని విమర్శించారు. ధరణి వచ్చిన తర్వాత భూమోసాలు పోయాయని అన్నారు. ధరణితో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అంటే భూ రక్షణ సమితి అని వివరించారు. రైతులకు భూభద్రతను కల్పించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉందనీ, అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు భూమి ఉందని వివరించారు. 17.8 లక్షల ఎకరాల భూమి మాత్రమే వివాదాల్లో ఉందన్నారు. గతంలో కౌలుదారులు కేసులు వేస్తే 20–25 ఏండ్ల పాటు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని అన్నారు. కేసీఆర్ రైతుకు మాత్రమే భూమికి యాజమన్య హక్కు ఉండే విధంగా ధరణి పోర్టల్‌ను తెచ్చారని వివరించారు.

## 25, 26 తేదీల్లో రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి తరువాయి)

500 మంది రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారని సీఎస్ తెలిపారు. అదే రోజు రాత్రి కన్హా శాంతివనంలో బస చేస్తారని పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి పర్యటన జరిగే రెండు రోజుల పాటు బ్లూ బుక్ ప్రకారం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రంగా రెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్‌లు, ఉప రాష్ట్రపతి కార్యాలయంతో, రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్తు చేయాలని డీజీపీకి సూచించారు. ఈ పర్యటనలో సరిపడా వైద్య సిబ్బందితో వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. భారత ఉపరాష్ట్రపతి ప్రయాణించే దారిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బీ శాఖకు సూచించారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్స్ పాల్గొన్న పూర్వ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు








### -ఎంపీ కడియం కావ్య

**జఫర్గడ్ డిసెంబర్ 21(తరంగాలు):** కునూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.జఫర్గడ్ మండలం కునూరు గ్రామ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కలిసి నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి అని అలాంటి బాల్యన్ని గుర్తు చేసుకునే అవకాశం రావడం అదృష్టమని తెలిపారు. ముందుగా ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏ పాఠశాల నిలబడాలన్నా విద్యార్థులే పునాది అని తెలిపారు. మనకు చదువు, సంస్కారం, జ్ఞానాన్ని నేర్పిన పాఠశాలకు తిరిగి మనం ఏదో ఒకటి ఇవ్వాలని అన్నారు. అందుకు డబ్బులే ఇవ్వాల్సిన అవసరం లేదని, ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు నెల ఒక రోజు పాఠశాలకు వచ్చి మీ అనుభవాలను విద్యార్థులతో పంచుకోవాలని తెలిపారు. అప్పుడే మీరు విద్యార్థులకు ఇన్స్పిరేషన్ గా నిలుస్తారని పేర్కొన్నారు. ఇంత గొప్పగా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించిన కమిటీ సభ్యులకు, పూర్వ విద్యార్థులకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి సుధాకర్ గురు స్వామి 18 నారికేల పడిపూజ మహోత్సవం

### -ముఖ్యఅతిథిగా హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్





**కేసముద్రం, డిసెంబర్ 21, (తరంగాలు)** శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ గురుస్వాముల ఆధ్వర్యంలో కీర్తి సుధాకర్ గురుస్వామి 18 నారికేల పడిపూజ మహోత్సవం శుక్రవారం ఆలయ ప్రధాన మంత్రివర్యులు కల్లూరి మఠం విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములచే అయ్యప్ప స్వామి దివ్య పడిపూజను కేసముద్రం విలేజ్ లో గ్రామ అయ్యప్ప భక్త బాంధవుల సమక్షంలో స్థానిక ఆంజ నేయస్వామి దేవాలయంలో కొబ్బరి చెట్టు నాటడం జరిగినది.అనంతరం పడిపూజ మహోత్సవం ప్రారంభమై 11 గంటల 15 నిమిషాలవరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్ స్వామికి,విష్ణు నారాయణ పొట్టి స్వాములకు శాలువాలతో సత్కరించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల గురు స్వాములు మార్నెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు,సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్,ఆలయ అధ్యక్షులు వోలం చంద్రశేఖర్, కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి,నాగేశ్వర చారి,ధర్మకర్తలు చింత నాగేశ్వరరావు,తంగళ్ళపల్లి భాస్కర్,అన్నదాన ప్రసాద వితరణ మండలి కూరెళ్ళి సతీష్, పెరుమాండ్ల ఎల్ల గౌడ్, సోల్జర్ మిత్రులు కేసముద్రం విలేజ్ మట్టి గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ గురు స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి

### -డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి







**కేసముద్రం,డిసెంబర్ 21, (తరంగాలు)** కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని మోడల్ పాఠశాలలో తల్లిదండ్రులు, పిల్లల సమావేశం సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై మురళి రాజ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో కేసముద్రం సొసైటీ వైస్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాఠశాలలో ఒకటి నుంచి ఐదు వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ మీడియం ఆరు నుండి ఇంటర్మీడియట్ వరకు మోడల్ స్కూల్ పేరుతో ప్రతి మండల కేంద్రంలో పేద బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పిల్లలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యత ఇస్తుంది కాబట్టి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి అర్థమయ్యేలా బోధన చేస్తూ వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ టెన్త్ లో టెన్ బై టెన్ వచ్చే విధంగా బోధన చేయాలని అన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారిని కూడా మంచి విద్యార్థిగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి గంట అశోక్ రెడ్డి,గండి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఊకంటి యాకూబ్ రెడ్డి, కొంతం శ్రీనివాస్, లింగాల పిచ్చయ్య, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు ఏర్పాటుకు కృషి చేయాలి

### -బిఆర్ఎస్ యూత్ నాయకులు సుమన్ విజ్ఞప్తి



**కేసముద్రం,డిసెంబర్ 21, (తరంగాలు)** జిల్లా కేంద్రం మరియు గిరిజన పార్లమెంట్ కేంద్రం అయిన మహబూబాబాద్ జిల్లాలో ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు ఏర్పాటుకు అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని, స్థానిక నాయకులు కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఒప్పించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు ఏర్పాటు చేయిస్తే ఇక్కడ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని బి ఆర్ ఎస్ యూత్ నాయకులు సుమన్ కోరారు. ఈ వర్క్ షాప్ వల్ల 5 వెల మందికి ప్రత్యక్షంగా మరో 5 ఐదు వెల మందికి పరోక్షంగా ఉపాధి కల్గుతుందని తెలిపారు.మహబూబాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు మరియు రైల్వేలో వివిధ స్థాయిలలో పని చేస్తున్న రైల్వే అధికారులు చోరువా చూపి ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలనీ కోరారు.సికింద్రాబాద్ జోన్ లో ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు లేక పోవడం వల్ల తమిళనాడు పెరంబర్,ఒరిస్సా బుస్వాల్ వర్క్ షాపు వెళ్లడం వల్ల అధిక భారం,సమయం వృధా అవుతున్న నేపథ్యంలో సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఉన్న మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేస్తే జిల్లా ప్రజలకు లాభదాయం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు.

# వివిధ పాఠశాలల సందర్శించిన అకాడమిక్ జిల్లా అధికారి బి శ్రీనివాస్






**జఫర్గడ్ డిసెంబర్ 21(తరంగాలు):** మండలంలోని కేజీబీవీ, జడ్పిహెచ్ఎస్ జఫర్గడ్, జడ్పిహెచ్ఎస్ ఉప్పుగల్, టి ఎస్ ఎం ఎస్ జఫర్గడ్ పాఠశాలలను సందర్శించిన జనగామ జిల్లా అకాడమీక్ అధికారి బి శ్రీనివాస్ మొదటగా కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణీ చేసి తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు విజయోస్తులో భాగంగా వార్షిక పరీక్షల పట్ల అవగాహన కలిగించడం జరిగింది. ప్రతి అంశంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించి రాబోయే పదవ తరగతివార్షిక పరీక్షలలో విజయం సాధించేలా కృషి చేయాలని తెలిపారు.

# రేవంత్ రెడ్డి,నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు



**కేసముద్రం, డిసెంబర్ 21, (తరంగాలు)** ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసముద్రం ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్,ఎంపీ పోరిక బలరాం నాయక్,డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అసెంబ్లీ సమావేశంలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ వేదికగా కేసముద్రం గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడంతో కేసముద్రం మున్సిపాలిటీ చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ , ఎంపీ బలరాం నాయక్ సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి అత్యధిక నిధులతో కేసముద్రం రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**కేసముద్రం,డిసెంబర్ 21, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇటీవల మూడు గంటల 30 నిమిషాలకు మూతపడుతుంది సర్కారు దావకాన. అని ఒక ఫిర్యాదు దారుడు ఫిర్యాదు చేయగా జిల్లా వైద్య అధికారి శనివారం ఆకస్మికంగా పిహెచ్సి ని తనిఖీ చేశారు.ప్రతి రికార్డ్ క్షుణ్ణంగా పరిశీలించారు.సమయపాలన పాటించని వారిని తక్షణమే సస్పెండ్ చేస్తామని అధికారులకు హుకుం జారీ చేశారు.మరోసారి ఇలాంటి సంఘటన కాకూడదని వైద్యాధికారికి,వైద్య సిబ్బందికి కఠినంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం పిహెచ్సి నంబి కిషోర్, ఇనుగుర్తి పిహెచ్సి సురేష్, డాక్టర్ విజయ కుమార్ మరియు పిహెచ్సి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన నాగనబోయిన అక్షయ యాదవ్




**కేసముద్రం, డిసెంబర్ 21, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్నటువంటి ముఖ్యమంత్రి కప్ - 2024 పోటీలలో భాగంగా 47 కేజీల కరాటే విభాగంలో కేసముద్రం స్టేషన్ కిష్టాపురం గ్రామానికి చెందిన నాగరబోయిన అక్షయ యాదవ్ ప్రథమ స్థానంలో నిలువగా, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కరాటే మాస్టర్ ఎండి అమీర్ తెలిపారు.మహబూబాబాద్ లోని మహర్షి విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న అక్షయ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక కావడం పట్ల మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి విద్యార్థిని అభినందించారు.అలాగే వారి తల్లిదండ్రులు అయినా రజిత శ్రీనివాస్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఏంబి గార్డెన్స్ లో గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ జాకోబ్ ఈ కార్యక్రమానికి సంబంధించిన సుమారు 500 మందికి ఒక్కొక్కరికి 3000 రూపాయలు చొప్పున నిత్యవసర సరుకులు దుస్తులను ఖమ్మం నగరంలోని పేద పాస్టర్లకు పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,మేయర్ పునుకోల్లు నీరజ, డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు సమక్షంలో ఇవ్వటం జరిగింది. తదనంతరము క్రైస్తవ సోదరి సోదరీమణులతో క్రిస్మస్ సంబరాలు నిర్వహించడం జరిగింది.కేకులు కట్ చేసి క్రిస్మస్ సోదరులకు అడ్వాన్సుగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి క్రిస్మస్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యులు,ఎన్ ఎస్ టి పాల్ ఫాస్టర్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారుద

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



**నర్సంపేట డిసెంబర్ 21 తరంగాలు:**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నర్సంపేట మండలంలోని దాసరి పల్లె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. వేడుకలలో గాదం అన్వేష్,మెరుగు శ్రీనివాస్(టొని), కాలే రాజు, అమ్మ హరీష్, పోతరాజు కుమారస్వామి, కోరె మల్లేశం, ముల్కనూరి విగ్నేష్, ముద్రబోయిన శివకుమార్, కొక్కర గొండ శ్రీకాంత్, పోతరాజు వెంకటేష్, పంజాల పవన్ కళ్యాణ్, కార్తీక్, జయరాం తో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 21 (తరంగాలు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జర్నలిస్టు కాలనీలోని చర్ల ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో కాలనీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సర్వసభ్య సమావేశంలో కాలనీ సభ్యుల అందరి ఆమోదం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, జర్నలిస్టు కాలనీ ఫౌండర్ ప్రెసిడెంట్, టి యు డబ్ల్యూ జే -143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ప్రధాన కార్యదర్శిగా టి యు డబ్ల్యూ జే జిల్లా నాయకుడు కొలిపాక వెంకట్, కోశాధికారిగా ఓర్సు లింగస్వామి ఎంపికయ్యారు. అసోసియేషన్ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు గుంటూరు శేఖర్, దామర జగదీశ్వర్ గుప్తా, ఉద్దండపురం వెంకటేష్, సిరిగిరి శ్రీనివాస్, ఈనాడు నరసింహులు వ్యవహరిస్తారని,కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ముక్కర్ల లాలయ్య, నాగేంద్ర చారి, ఉపాధ్యక్షులుగా దేవేందర్ గుప్తా, శ్రీనివాస్, రాము









యాదవ్, మల్లికార్జున్, జాయింట్ సెక్రెటరీలుగా కృష్ణ, మారుతి కుమార్, కె వి సత్యనారాయణ, పి శ్రీనివాసరావు, హబీబ్, కార్యవర్గ సభ్యులుగా వార్త గోవిందరావు, కే లక్ష్మణ్, కే రమేష్, మహేష్, లక్ష్మణ్, మనీ, శ్వేత శ్రీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ... కాలనీలోని ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేసారు.

# గూడు లేని ప్రతి నిరు పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**-ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
వీయం బంజర , కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం జరుగుతుందని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు.శనివారం వియ్యం బంజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల బుడగ జంగం కాలనీ లో అధికారులు నిర్వహిస్తున్న సర్వే ను ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో భాగంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో భాగంగా నిరుపేదల పక్కా ఇల్లు ఇస్తామని చెప్పింది. అందులో భాగంగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన మాట మొదట ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి బీసీలకు 5 లక్షల రూపాయలు అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ లబ్ధిదారులకు 6 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మహిళల అభివృద్ధి కోసం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వడ్డీ లేని రుణాలు మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి మహిళలను కోటీశ్వరులుగా చూడాలని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అదేవిధంగా మన సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ గొప్ప ఆశయంతో ముందుకు వెళుతున్నారు.ఎవరు అధైర్య పడుద్దని ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోవద్దు అని అన్నారు. అదేవిధంగా మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో.మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోటి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్, భూక్య రాజబాబు, తేజావత్ బాజీ నాయక్, చదరసుపల్లి రామారావు, భూక్య కృష్ణకాంత్ పంచాయతీ సెక్రెటరీ వారి తోటి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే పాలేరు నియోజకవర్గం కేంద్రం కూసుమంచిలో సెమీ క్రిస్మస్ వేడుకలు...





**పాలేరు ఆర్సీ.21డిసెంబర్ (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి . ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల దైవజనులు మరియు క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా... క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ , కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ పై కేసు నమోదు




**వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21,(తరంగాలు)**
శుక్రవారం రోజున రాత్రి ఎన్టీఆర్ నగర్ లో బండి అడ్డుగా ఉందని గుండేటి రాజకుమార్ సుందరయ్య నగర్ నివాసి అయిన వ్యక్తిని బూతులు తిట్టి చేతులతో కొట్టి,చంపుతా అని బెదిరించిన పత్తి కుమార్ అనే రౌడీ షీటర్ పైన బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఏనుమముల

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** అనాథ పిల్లలను తల్లిదండ్రులు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్ లో చేపట్టి, దరఖాస్తు చేసిన అమెరికా, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....పిల్లలు దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారని, దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. పిల్లలను దత్తత తీసుకుంటున్న తల్లి దండ్రులతో వారి వృత్తి,కుటుంబ నేపథ్యం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ,కొనటం కానీ జరిగితే వారికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, దానితో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. దత్తత పట్ల ఆసక్తి గల వారు https://cara.wcd.gov.in నందు రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి, డి.సి.పి.ఓ. విష్ణు చందన,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిరసన

**-సమ్మె చేస్తున్న ఉద్యోగులకులిరాష్ట్ర ప్రభుత్వలినిర్లక్ష్యానికి మధ్యలినలిగిపోతున్న విద్యార్థులు**

**-చదువుకు దూరం అవుతున్న కేజీబీవీ విద్యార్థులు**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడులిపి సుధాకర్**

**-ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి**




**పాలేరు ఆర్సీ. 22డిసెంబర్(తరంగాలు).** తిరుమలాయపాలెం, శనివారం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తిరుమల పాలెం మండల కేంద్రం లో స్థానిక కేజీబీవీ పాఠశాల ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు బోధన అందడం లేదు . గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగు లను రెగ్యులరైజ్ చేయాలని, వారికి పేస్కేల్ వేతనం పెంచాలని, జీవిత బీమా అందించాలని, పలు డిమాండ్ల పైన వారు సమ్మె చేస్తున్న సందర్భంలో కేజీబీవీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల విధులకు హాజరు కాకపోవడం వలన విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారింది. ఈ క్రమంలో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మరియు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి విద్యార్థులు నలిగిపోతున్నారు. పదవ తరగతి విద్యార్థులకు యాన్యువల్ ఎగ్జామ్ టైం టేబుల్ కూడా వచ్చింది. కానీ విద్యార్థులకు పూర్తిగా సబ్జెక్టు కంప్లీట్ కావట్లేదు విద్యార్థులు చాలా సతమతమవుతున్న పరిస్థితుల్ని తక్షణమే విద్యార్థులకు మరియు, కేజీబీవీ లో బోధన చేస్తున్నటువంటి టీచర్స్ లకు న్యాయం కల్పించకపోతే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హరీష్, మండల నాయకులు: జగన్, మనోజ్ నాగరాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

**-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**-కొత్వాల నాయకత్వంలో పాల్వంచలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** భారత రాజ్యాంగ నిర్మాత,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను యావత్ భారతదేశం ప్రజలు ఖండిస్తున్నారని, అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అమిత్ షా భారతరత్న అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన అమిత్ షా, అంబేద్కర్ పై వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అని అన్నారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని, ఆయన యావత్ భారత దేశ ప్రజలకు ఆరాధ్యుడు అని కొత్వాల అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రం పరిగణించి, అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని కొత్వాల డిమాండ్ చేశారు. తక్షణమే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కొత్వాల వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, మహీపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర రావు, బద్ది కిషోర్,ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,కనగాల నారాయణరావు, బాలినేని నాగేశ్వరరావు,వై. వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాంరెడ్డి, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, కాపా శ్రీను, వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము, ఏస్ కె చాంద్ పాషా, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, బాశబోయిన అశోక్, ఉండేటి శాంతివర్ధన్, కటుకూరి శేఖర్, భూక్యా గిరి ప్రసాద్, కొత్తపల్లి రవి, వీరమల్ల గణేష్, బండి నాగరాజు,ఏస్ కె సత్తార్, కొండలరావు, నగేష్, రాము, నల్లమల్ల సత్యం, ఏలూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ ఆదా అవుతుంది

**విద్యుత్ డిఈఈ విజయ్**



**కేసముద్రం, డిసెంబర్ 21, (తరంగాలు)** వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్ శాఖ డిఈఈ విజయ్ అన్నారు. కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలోవ్యవసాయ భూముల్లో శనివారం విద్యుత్ శాఖ డిఈఈ విజయ్ ఆధ్వర్యంలో పొలంబాట,విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా రైతులతో కలిసి వ్యవసాయ బావులకు అమర్చిన విద్యుత్ మోటార్లను పరిశీలించారు. కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదాఅయ్యే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఆటో మెటిక్ స్టార్టారు వాడడం వలన విద్యుత్ నియంత్రన పాడయ్యే ప్రమాదం ఉందని తెలియ చేశారు. విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన తీగలు వాడడం,ఇంట్లో,బావుల దగ్గర ఎర్తింగ్ చేయడం,రేకుల షెడ్ పై నుండి తీగలని తీసుకొని వెలితే పీవీసీ పైప్స్ నీ వాడాలని కోరారు. విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,రావుల మురళి మరియు రైతులు,విద్యుత్ శాఖ నుండి కేసముద్రం ఏఈ రాజు,లైన్ ఇన్స్పెక్టర్ శ్రీను,లైన్మెన్ ఆవుల శ్రీనివాస్,లైన్మన్ యశ్వంత్ మరియు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి

**-నిరుపేద ఒంటరి మహిళకు హెడ్ కానిస్టేబుల్ జయరాజు చేయూత**




**కాజీపేట,21డిసెంబర్,తరంగాలు:** సామాజిక సేవలోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని దానికి అనుగుణంగా ప్రతిఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకొని తోటి వారికి సహాయం చేస్తూ ముందుకుసాగాలని పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు అన్నారు. కాజీపేట మండలంలోని మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి. జయరాజు ప్రతి పండుగ సందర్భంగా ప్రతినెల ఒక బీద కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం,కిరాణ సామాగ్రి అందజేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా ఉంటారు. అందులో భాగంగా శనివారం క్రిస్మస్ పండగ పురస్కరించుకొని మడికొండలోని ఎంఎన్ఆర్ నగర్ కు చెందిన నిరుపేద క్రైస్తవ ఒంటరి మహిళ శ్రీరామోజు నాగమణికి ఒక నెలకు సరిపడా బియ్యం,కిరాణ సామాగ్రిని అందజేసి తన ఉదార స్వభావం చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటే కొంతవరకైనా పేదరికాన్ని అరికట్టవచ్చనే భావనతో సహాయక కార్యక్రమాలు చేపడుతుంటానని తెలిపారు.

# నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**-సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా**






**వరంగల్ ప్రతినిధి,21డిసెంబర్, తరంగాలు:** నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని,నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా అన్నారు. శుక్రవారం హనుమకొండలోని(సుబేదారి) హౌసింగ్ బోర్డ్ కాలనీలో హనుమకొండ ఏసిపి కె. దేవేందర్ రెడ్డి,ముగ్గురు ఇన్స్పెక్టర్ లు సుబేదారి ,హనుమకొండ, కే యు సి, లతో కలసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సైబర్ క్రైమ్,మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు డ్రగ్స్,గంజాయి ఇతర నేరాలపైఅవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానితుల పట్ల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని స్థానిక కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్డెన్ సెర్చ్ లో సరైన ధ్రువ పత్రాలు లేని 20 టూ వీలర్స్ ,6 ఆటోలను సీజ్ చేయడం జరిగింది. ఎవరైనా అనుమానం కలగే విధంగా ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాళన్నారు. ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి, హన్మకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్., యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ రవికుమార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్లు 10, 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం





-దేవాదుల భూ నిర్వాసితులకు నష్టపరిహారం

-250 మందికి 11 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు

-చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి,21డిసెంబర్,తరంగాలు:** భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ అసలు లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు.పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గంలోని దేవాదుల భూ నిర్వాసితులకు ప్యాకేజ్ (6) ద్వారా నిధుల మంజూరి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యశస్విని ఝాన్సీ రెడ్డి హాజరై చెక్కులను పంపిణి చేశారు.250 మంది దేవాదుల భూ నిర్వాసితులకు నష్టపరిహారంగా మంజూరైన 11 కోట్ల 40 లక్షల రూపాయల విలువ గల చెక్కులను నిర్వాసితులకు న్యాయపరంగా పంపిణీ చేశారు.ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాకుండా,వారి జీవన ఉన్నతికి అవసరమైన అన్ని విధాల సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని,అయితే ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు,జీవనోపాధి నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు.భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించటం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం,సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు.ఈ ప్యాకేజ్ (6) ద్వారా పారదర్శక విధానం ద్వారా నిధుల పంపిణీ జరుగుతుందని,ప్రతి న్యాయమైన వ్యక్తికి ఇది ఉపయోగకరమవుతుందని చెప్పారు.భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక కార్యక్రమం న్యాయబద్ధతతో కూడిన అభివృద్ధికి పునాది వేస్తుందని స్పష్టం చేశారు.భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని,నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తి కలిగించే కార్యక్రమమని అభివర్ణించారు.ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూరు ఆర్డీఓ,ఇరిగేషన్ ఈఈ, ఏఈలు,ఎంపీడీఓ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్,ధరావత్ సురేష్ నాయిక్, సంచు సంతోష్,సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రంగు మురళి, డైరెక్టర్లు మన్మోహన్ రెడ్డి,పూర్ణ చందర్,గోపాల్,గ్రామ పార్టీ అధ్యక్షులు రాసాల ప్రభాకర్, వేణు,రాజు,సోము నాయక్, సమయ్య,యువజన నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి





-డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత

-డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కె రన్ లో హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



**హైదరాబాద్,21డిసెంబర్,తరంగాలు:** యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని,అవి వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా పెనుముప్పుగా మారతాయని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డు జలవిహార్ దగ్గర నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కె రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ మానవ జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించారు.డ్రగ్స్ సరఫరా చేయించే ముఠాలు, అక్రమ వ్యాపారులకు వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. పోలీస్ శాఖ,ఎక్సైజ్ శాఖ సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం సమాజంలోని ప్రతి పౌరుని బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు,నిర్వాహకులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పిల్లవాడికి పౌష్టికాహారం అందించాలి.

-జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కె సుభాష్.





**చెన్నారావుపేట తరంగాలు డిసెంబరు 21** ప్రతి పిల్లవానికి పౌష్టికాహారం అందించాలని, ఆహారంలో పోషక విలువలు ఉండడంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కె సుభాష్ అన్నారు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రతి శనివారం జరిగే ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశము జరుగుతుందని, ఈశనివారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కె. సుభాష్ మరియు చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ హాజరై, తల్లిదండ్రులకు పౌష్టికాహార దినోత్సవం యొక్క ప్రాధాన్యత మరియు విద్యార్థులకు పోషక ఆహారపదార్థాలు అందించినట్లయితే విద్యార్థులు మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటారు విద్యార్థుల పట్ల ప్రభుత్వం విద్యపై శ్రద్ధచూపుతోందని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థుల అధిక సంఖ్యలో పెంచాలని విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి అభినందించారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన నాలుగు రూముల భవనం పూర్తి చేయాలని అధికారులను కోరడం జరిగింది. అలాగైతే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది అని తెలియపరిచారు.ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, కలం ఫౌండేషన్ సభ్యులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేదవాని సొంతింటి కల సాకారం

ఇల్లందలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వేలో అధికారులు, కమిటీ సభ్యులు



**వర్ధన్నపేట,21డిసెంబర్,తరంగాలు:** ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ సర్వే లో పాల్గొని అర్జీదారుల స్థలాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.సర్వేకు వచ్చే అధికారులకు గ్రామ ప్రజలు సహకరించి పూర్తి వివరాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, తాటికాయల మంజుల,ఎద్దు రాజేంద్రప్రసాద్, జోగుల పరుశురాములు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యాయత్నం.

-మనస్తాపానికి గురైన అన్న ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం లింగారాంతండలో చోటుచేసుకుంది.



**పాలేరు ఆర్సీ .21డిసెంబర్ (తరంగాలు)** అన్నదమ్ముల గొడవలో అన్నపై తమ్ముడు అతని బార్య దాడి చేయగా మనస్తాపానికి గురైన అన్న పురుగుల మందు తాగిన సంఘటన శనివారం లింగారం తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అన్న వద్యా నగేష్ , తమ్ముడు రమేష్ (36) ఇంటి స్థలం వద్ద గొడవపడ్డారు.రమేష్ అతని బార్య దివ్య, కలసి నాగేశ్వరరావు ను అతని బార్య శైలజ ను కొట్టారు. దీంతో మనస్థాపానికి గురైన నాగేశ్వరరావు తమ్ముడు రమేష్ ఇంటి వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు . కొట్లాటకు ఆస్తి తగాదాలే కారణమని నాగేశ్వరరావు భార్య శైలజ, కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపారు. తన భర్తను మరిది రమేష్, భార్య దివ్య, మామ సోమ్లు, అత్త పూలి కొట్టడంవల్లే బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని శైలజ ఫిర్యాదు చేశారు.ఈ మేరకు అందిన సమాచారంతో కూసుమంచి పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు.

# రోడ్డుపై పడిన చెట్టును తొలగించిన ఎస్సై రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది





**చెన్నారావుపేట తరంగాలు డిసెంబర్ 21** చెన్నారావుపేట మండలంలోని జల్లి శివారు ఎల్లయ్యగూడెం రోడ్డులో శుక్రవారం అర్ధరాత్రి చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడిన చెట్టును జెసిబి సహాయంతో తొలగింపు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేశారు.చెన్నారావుపేట నర్సంపేట ప్రధాన రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడుతుండడంతో చెన్నారావుపేట పోలీసులు గుంతల్లో సిమెంట్ కాంక్రీట్ వేయించి గుంతలను పూడ్చారు, ఎస్సై రాజేష్ రెడ్డి ని చూసిన ప్రజలు శభాష్ పోలీసన్న, హ్యాట్సాఫ్ టు యు సెల్యూట్ చేస్తు, పోలీసులకు ప్రశంసలు అందించారు

# ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు








**చెన్నారావుపేట తరంగాలు డిసెంబర్ 21**
వివిధ గణిత చిత్రాలతో రంగవల్లులు వేసిన విద్యార్థులు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయగణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామానుజన్ చిత్రపటానికి హెచ్ఎం తేజావత్ జయ మరియు గణిత ఉపాధ్యాయులు సునీత, వర్ధెల్లి సతీష్ కుమార్, సిహెచ్ మాధవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు గణిత చిత్రాలతో వేసిన రంగవల్లులు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్ ఎం తేజావత్ జయ మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ గణితశాస్త్రంలో ఎన్నో ఫార్ములాలను కనుగొన్నారన్నారు. 1887లో జన్మించిన ఆయన గణితంలో 3900 సమస్యలకు సులభ తరమైన పరిష్కారాలను కొనుగొన్నారని తెలిపారు. 32 వయస్సులోనే ఆయన మరణించడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మానవుని మేధస్సును అత్యున్నత స్థాయికి చేర్చే శాస్త్రమే గణితమని, విద్యావంతుడైనా, నిరక్షరాస్యుడైనా గణితాన్ని ఉపయోగించకుండా జీవితంలో ముందుకెళ్లలేడని గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలు సునీత అన్నారు. గణితం పట్ల ఆసక్తి పెంచుకుంటే స్వచ్ఛత, కచ్చితత్వం, వేగం, సృజనాత్మకత వంటి లక్షణాలు అలవడతాయన్నారు..గణితంతో శాస్త్రీయ ఆలోచన ధోరణి ఏర్పడి క్రమబద్ధమైన విధానం అలవడుతుందని, విద్యార్థులు గణితం పట్ల అభిరుచిని పెంపొందించుకోవాలని గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వర్ధెల్లి సతీష్ కుమార్ అన్నారు.

## గణితం మానవుడి నిజ జీవితంలో ఒక భాగం

-శ్రీ అరబిందో పాఠశాలలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు





**వర్దన్నపేట,21డిసెంబర్, తరంగాలు:**
గణితం మానవుడి నిజ జీవితంలో ప్రధాన భాగమని శ్రీ అరబిందో పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ అరబిందో పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను ముందస్తుగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్ మాట్లాడుతూ సమాజంలో గణిత శాస్త్ర ప్రాముఖ్యతను, ప్రయోజనాలను ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమ ఎగ్జిబిట్లను ప్రదర్శనలో ఉంచి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం పద్మాకర్,కో ఆర్డినేటర్ శివ,అకాడమిక్ డీన్ వీరన్న, హెచ్ఓడి వెంకట్,ప్రైమరీ స్కూల్ ఇంచార్జ్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ,కరుణను అలవర్చుకోవాలి

-నల్లబెల్లిలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు




**వర్ధన్నపేట,21డిసెంబర్,తరంగాలు:**
ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ,దయ,కరుణను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని బిషప్ డానియేల్ అన్నారు. శనివారం వర్దన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలోని ఏక్లేసియా ప్రార్ధన మందిరంలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాజిపేట ఏక్లేసియా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు,బోధకులు,దైవ జనులు బిషప్ డానియేల్ కల్యాణపు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో మానవులంతా నడుచుకోవాలన్నారు. లోక కళ్యాణం కోసం యేసు ప్రభువు కన్యక గర్భమందు జన్మించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు అబ్రహాము, ఏలియా,ప్రవీణ్,కరుణాకర్, భాస్కర్,అనిల్,కొమురయ్య, యాకయ్య, విజయ, రాణి, కృష్ణవేణి, రజిత,స్వరూప, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రలో విశిష్ట అధ్యాయం ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటం





-అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
-అమరవీరుల ఆశయాల సాధన దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది
-తెలంగాణ ఉద్యమ కమిటీ ఫోరం సభ్యులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి, 21డిసెంబర్, తరంగాలు :**
భారతదేశంలో అత్యంత ప్రాధాన్యత సంచరించుకున్న అధ్యాయం తెలంగాణ ఉద్యమ పోరాటమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా ప్రభుత్వం,తెలంగాణ ఆశయ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులకు తొలి ప్రాధాన్యతనిస్తూ..ఇటీవల కాలంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ సభ్యులను,జిల్లా కో కన్వీనర్ గా నియమితులైన ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ మాందాటి సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు సుదగానీ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్, మండల ఉపాధ్యక్షులు అపవత్ పంతులు, మండల సహాయ కార్యదర్శి తేజవత్ నాయక్, మండల కార్యవర్గ సభ్యులు, దేవిలాల్ సేవాలాల్,రాజి రేడ్డి లను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఘనంగా సన్మానించి,నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**-ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ**
నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని,మలీ దశ ఉద్యమంలో పాల్గొన్న స్ఫూర్తి గొప్పదని తెలిపారు. ఎన్నికల హామీలలో ఇచ్చినట్టుగానే ఉద్యమకారులను గుర్తిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం,25 వేల రూపాయల పెన్షన్, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు, హామీలను, ప్రజా ప్రభుత్వం త్వరలో నెరవేర్చబోతుందని,అమరవీరుల ఆశలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హామ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల ముఖ్య నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి,ఎండి కాజమియా, రెంటాల గోవర్ధన్ రెడ్డి,మునవత్ రవి నాయక్, కుందూరు రామీ రెడ్డి ప్రవీణ్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు ఆశీర్వాదం



**వర్ధన్నపేట,21డిసెంబర్,తరంగాలు:**
మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారి రేమన్స్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు ఆశీర్వదించరు. శనివారం మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ మనవడు రేమన్స్ పుట్టినరోజు వేడుకలు ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని కల్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు ఎండీ చోటు బాయ్, జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపల్లి రవీందర్,తీగల సునీత గౌడ్, తాటికాయల కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరుపట్ల సాయికుమార్,భూక్యా మల్లు నాయక్,సంది మధుకర్ రెడ్డి,భూక్యా సోమ్లా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు

-కౌన్సిలర్ అభ్యర్థి మాదాసి రవి
-కాంగ్రెస్ పార్టీ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించిన అధికారులు



**నర్సంపేట ఆర్సీ, 21డిసెంబర్, తరంగాలు :**
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి ఇంటికలను నెరవేరుస్తుందని కౌన్సిలర్ అభ్యర్థి మాదాసి రవి అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని 23వ డివిజన్లో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అదేశుల మేరకు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి మాదాసి రవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ మౌనిక 23వ డివిజన్ అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీను నాగెల్లి సారంగం సంగెపు తేజ ,దూడల సాంబయ్య , గద్ద జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ ల్యాబర్తిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**వర్దన్నపేట ప్రతినిధి, 21డిసెంబర్, తరంగాలు :** జడ్పిహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం వర్దన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ లో ప్రధానోపాధ్యాయులు,గణిత ఉపాధ్యాయులు బాల కిషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు వివిధ రకాల గణిత పరికరాలను గణిత సూత్రాల చార్ట్స్ లను ప్రదర్శించారు.శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర విశేషాలపై వ్యాసరచన పోటీ,క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులను ప్రశంసించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు కుమార్,వెంకటస్వామి, మాధురి, నాగరాజు,శివకుమార్,ప్రభాకర్,భూక్య హరిలాల్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్రంలో రాణిస్తే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు

### -లహరి పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ రవిచందర్

### -ఘనంగా జాతీయ గణిత దినోత్సవం






**రాయపర్తి,21డిసెంబర్, తరంగాలు:** గణిత శాస్త్రంలో రాణిస్తే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు అందుతుందని లహరి పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ రవిచందర్ అన్నారు.ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థులు మాచర్ల చేతన్ శ్రీనివాస రామానుజన్ గా వేషధారణ వేసి గణిత బోధన చేశారు. అయేషామహేనే, రాజేశ్యం,అఖిత,నిధి, వరుణ్ కుమార్ ఖచ్చిత వర్గములుగా, నక్షత్ర, అక్షయ,దివ్య -భిన్న ముపాలుగా,వేశ్యర్య, సింధూజ,లాస్య- స్థానవిలువ పట్టికగా,తదితర విద్యార్థులు గుతాకార పుషాలుగా,సంసంఖ్యలు, చేసిసంఖ్యలుగా,అవరోహణ సంఖ్యలుగా, ఆరోహణ సంఖ్యలు చేశారు.గణితానికి సంబంధించిన అంశాలు అర్థమయ్యే విధంగా విద్యార్థినులు కృత్యాలు తయారు చేసి ప్రదర్శించారు.అనంతరం కరెస్పాండెంట్ రవిచందర్ మాట్లాడుతూ గణిత శాస్త్రంపై విద్యార్థులకు మక్కువ కలిగేలా ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయనీ ఉమారాణి.ఉపాధ్యాయులు సజిత,స్వాతి, భాగ్యలక్ష్మి,స్రవంతి,అనురాధ, అన్నపూర్ణ,జ్యోతి, స్వర్ణలత,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి..





**-మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్**



**నల్గొండ ఆర్సి, 21డిసెంబర్, తరంగాలు :** వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్ అన్నారు.జిల్లాలో పోలీస్ స్టేషన్లో తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తో కలిసి మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు వారి పని యొక్క తీరు,పోలీస్ స్టేషన్ స్థితిగతులు తెలుసుకొని, సిబ్బంది కిట్లను పరిశీలించి ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారి పిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు సత్వర నాయం జరిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యవస్థీకృత నేరాలకు అడ్డుకట్ట వేయుటకు పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని అన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతంలో అక్రమ గాంజా, పీడియస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాల పైన పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం పేదలకు అందకుండా కొంతమంది అక్రమార్కులు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ పక్కదారి పట్టిస్తూ పట్టుబడగా కేసులు నమోదు చేయబడ్డాయి తెలిపారు.జిల్లా లో అక్రమ గంజాయి రవాణా, వినియోగం,అమ్మకం చేసే వారిని గుర్తించి వారి పైన కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అలవాటుగా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చాలని ఉద్దేశంతో సన్న వడ్ల పైన ఇస్తున్న బోనస్ ఆసరాగా తీసుకుని కొంతమంది దళారుల,మిల్లర్లు రైతుల పేరిట ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకుంటున్నారు వారిని ఇప్పటికే గుర్తించి చెక్ పోస్ట్ లో వద్ద పకడ్బందీ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం వాడపల్లి అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల చెక్ పోస్ట్ తనిఖీ చేసి ఇతర రాష్ట్రాలనుండి అక్రమ పిడియస్,గంజాయి లాంటి రవాణా జరగకుండా 24/7 తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూరల్ సీఐలు వీరబాబు,కరుణాకర్,ఎస్సై లు లోకేష్,హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైస్తవులు ప్రేమ,శాంతి,సామరస్యాలకు ప్రతీకలు



**-మినీ క్రిస్మస్ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**పాలకుర్తి,21డిసెంబర్,తరంగాలు:** క్రైస్తవులు ప్రేమ, శాంతి,సామరస్యానికి ప్రతీకలని,వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తుందని క్రైస్తవ సమాజం ఆరోగ్యం, విద్య,సేవా మూల్యాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని క్రైస్తవులు సాంఘిక సమతా సిద్ధాంతాలకు ఆచరణ రూపాన్ని అందించారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని భాసరత్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని.క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అవసరమైన అర్థిక సహాయ పథకాలు,ఆశ్రమాల అభివృద్ధి,పుణ్యక్షేత్రాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. క్రైస్తవులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేకంగా స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. విద్యా రంగంలో అవకాశాలు,స్కాలర్షిప్స్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, మానవత్వంను సంతరించుకుంటుందన్నారు.ప్రజల మధ్య సామరస్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం సభ్యసమాజం మద్దతు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి వ్యక్తి సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేస్తూ, క్రిస్మస్ పండుగ సందేశాన్ని అందరితో పంచుకున్నారు. సమాజం అంతటా స్నేహసౌహార్ధాలు విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి,లావుడ్య మంజుల భాస్కర్,బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయిక్,మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,సంచు సంతోష్,ధారావత్ సురేష్, ఈదులకంటి రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, అధికారులు,పాస్టర్స్,క్రిస్టియన్ మత పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**ఖిలావరంగల్, డిసెంబర్ 21, తరంగాలు :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ 137వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య హాజరై విద్యార్థులు తయారు చేసిన గణిత ఎగ్జిబిట్స్ ను ఉపాధ్యాయ బృందంతో కలిసి పరిశీలించారు. వారు తయారు చేసిన ఎగ్జిబిట్స్ గురించి విద్యార్థులు వారి అభిప్రాయాలను, అవి పనిచేసే విధానాన్ని చాలా చక్కగా వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పంచకం నర్సయ్య మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజు డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. చిన్నతనంలోనే రామానుజన్ గణిత శాస్త్రంలో త్రికోణమితి, సమీకరణాలు, సర్వ సమీకరణాలు, ఇన్ఫినిటీస్, ఆల్జీబ్రా, జామెట్రీ లాంటి క్లిష్టమైన గణిత సూత్రాలను అవలీలగా, సులభమైన రీతిలో తెలిపి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్న మేధావి అని అన్నారు. విద్యార్థులు గణిత మెలుకువలను తెలుసుకొని గణిత శాస్త్రంలో పట్టు సాధించాలని సూచించారు. ఎగ్జిబిట్స్ తయారుచేసిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన గణిత ఉపాధ్యాయురాలు కె దివ్యశ్రీని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు ఎ నర్మద, కె దివ్య శ్రీ, యాస్మీన్, కె రజిత, ఎ సుష్మిత, సిమ్రాన్, స్పందన, జె స్వప్న, ఆఫ్రీన్, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**




**వరంగల్ ప్రతినిధి , 21 డిసెంబర్, తరంగాలు**

ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. శనివారం వరంగల్ ఓ సిటీ స్టేడియం లో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సీఎం కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ,10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 17 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 6000 మంది క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో 31 ఈవెంట్లలో పాల్గొని, జిల్లా స్థాయిలో గెపుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా స్థాయిలో వరంగల్ జిల్లా నుండి గెలుపొందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు అధిక బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ నెల 27న రాష్ట్ర స్థాయి ఖో ఖో వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖో ఖో క్రీడలో పాల్గొనే క్రీడాకారుల ప్రదర్శనను ప్రతి సంవత్సరం అసెస్మెంట్ చేస్తారని, స్టాండర్డ్స్ కు తగ్గట్టుగా ప్రతిభా కనబరచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.

**-అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ...**

క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరోసారి క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. ఖో ఖో కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ హ్యాండ్ బాల్ నెట్ బాల్ బేస్ బాల్ బాస్కెట్బాల్ తదితర క్రీడాంశాలలో జిల్లా స్థాయిలో మహిళా పురుషుల విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు కలెక్టర్ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి,జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్**



**రాయపర్తి,21డిసెంబర్,తరంగాలు:**

గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో భాగంగా నిర్మిస్తున్న అంతర్గత రహదారుల నిర్మాణంలో పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ సూచించారు. శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కొండూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి డిఎఫ్ గ్రాంట్ నిధులతో మంజురైనా సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొని టెంకాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నట్లు తెలిపారు,పనుల నాణ్యతలో రాజీ పడేదేలేదని,పనుల నాణ్యతలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల ప్రధాన కార్యదర్శి మందపురి మహేందర్,మండల నాయకులు కుందూరు రామిరెడ్డి,ఎండి కాజామియా, ముద్రబోయిన వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు,మల్యాల నరసింహమూర్తి,మందపురి అశోక్,దామోదర్ రెడ్డి, రాంబాబు,మండల యూత్ నాయకులు గిరిగాని వేణు,సునీల్ కుమార్,పట్నం సురేష్,గజ్జి రాజు,శ్రీధర్ రావు,కృష్ణ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభ్రమరాంబ సమేత కేతమ్మ మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవంలో బస్వరాజు



**సంగారెడ్డి,21డిసెంబర్, తరంగాలు:**

శ్రీ భ్రమరాంబ సమేత కేతమ్మ మల్లికార్జున స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా గ్రామ ఉప సర్పంచ్ చాకలి బస్వరాజు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మరవెల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత కేతమ్మ మల్లికార్జున స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు ఒగ్గు రమేష్,ఒగ్గు శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రధాన ఆలయ అర్చకులు విజయ్ స్వామి,శివమూర్తి ఆధ్వర్యంలో మరవెల్లి గ్రామ ఉప సర్పంచ్ కు ప్రతేక పూజలు చేశారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.పూజా కార్యక్రమాలు ఉదయం 8 గంటల నుండి స్వస్తి పుణ్యవచనం, మహాగణపతి పూజ,ఆలయ సంప్రోక్షణ,యాగశాల ప్రవేశం, గురువందనం,మండప దేవత ఆరాధన, విశేష దేవత పూజలు,అగ్ని ప్రతిష్ట,రుద్ర హెూమం, దేవి హెూమం,పూర్ణ హారతి,మహా మంగళ హారతి, మంత్రపుష్పం,రాజో పచార సేవా మహా ఆశీర్వచనం,ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీశ్రీ శ్రీ సర్వేశ్వరంబిక శివయోగి స్వామీజీ అమృత ప్రవచనం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ భ్రమరాంబ సమేత కేతమ్మ మల్లికార్జున స్వామివారికీ గొల్ల బిర్లాడోలు డప్పు చప్పుడుతో శివసత్తుల బృందాలతో ఎంతో అలంకరణతో శ్రీ భ్రమరంభ సమేత కేతమ్మ మల్లికార్జున స్వామి బోనాలు సమర్పించుకున్నారు. తదనంతరం గ్రామ పెద్దలకు శ్రీశ్రీశ్రీ సర్వేశ్వరంబిక శివయోగి,ఆలయ కమిటీ సభ్యులు బొగ్గు రమేష్, ఒగ్గు శ్రీశైలంతో రాజు పటేల్,ఎల్ఐసి జగదీశ్వర్,వడ్ల సంగన్న,ఉప సర్పంచ్ చాకలి బస్వరాజ్,జుట్టు నర్సిములు,రోలపాటి నర్సిములు,పొల్ల వెంకటేశం, చిన్నగొల్ల ఆంజనేయులు,రాయికోటి మల్లప్ప, తదితరులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబ సమేత కేతమ్మ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ యువకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు..

# భారతదేశం గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్






**-అల్ఫోర్స్ హైస్కూల్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**

**-అల్ఫోర్స్ లో ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు**




**వర్ధన్నపేట ప్రతినిధి, 21డిసెంబర్, తరంగాలు :**

శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని, భారతదేశం గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త అని పాఠశాల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్ లో (సీబీఎస్ఇ)) వేడుకగా నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ వేడుకలకు చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని,గణిత శాస్త్రం ద్వారా వారు వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధించగలిగే అవకాశం ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి సాధన చేసి, పట్టు సాధించి, విజయావకాశాలను మెరుగుపరచుకొని సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని సూచించారు. చిన్ననాటి నుండే శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రం పట్ల మక్కువ పెంచుకోవడమే కాకుండా వాటిలో నైపుణ్యం పొంది అనేక మార్గదర్శక సూత్రాలను రూపొందించి నేటికీ ప్రపంచంలో వారి సూత్రాలను అమలుపరచడం వారి కృషికి నిదర్శనమని అన్నారు.భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవ ప్రకటించి వారి సేవలకు గుర్తింపు ఇచ్చారని కొనియాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ అడుగుజాడల్లో పయనించి ప్రతిభను కనబరిచి అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆలోచింపజేశాయి.అదే విధంగా గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే గణితం పై పట్టు సాధించాలి

**-కాకతీయ స్కూల్ ఛైర్మెన్ గొడిశాల శ్రీనివాస్**

**-ఘనంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు**



**వర్ధన్నపేట ప్రతినిధి, 21డిసెంబర్, తరంగాలు :**

విద్యార్థులు పాఠశాల దశ నుండే గణితం పై పట్టు సాధించాలని కాకతీయ స్కూల్ ఛైర్మెన్ గొడిశాల శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ స్కూల్ లో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గొడిశాల శ్రీనివాస్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు.డిసెంబర్ 22 న ఆయన జన్మదినం సందర్భంగా శనివారం రోజున ముందస్తు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్ లో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన రామానుజన్ పన్నెండేళ్ల వయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభ కనబరిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

https://www.tharangalu.com/e-paper

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

## విలేకర్లు కావలెను

మహబూబాబాద్, కురవి,డోర్నకల్, గూడూర్,
కొత్తగూడ, చిన్నగూడూర్,నెల్లికుదురు,
మరిపెడ, నర్సిహుల పేట, పెద్దావంగర,
బయ్యారం, గార్ల, దంతాలపల్లి, గంగారం,
ఇనుగుర్తి, సీరోల్ మండలాల లో
తరంగాలు జాతీయ దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.



## బిజినెస్

# నిసాన్- హెూండా జట్టు..
# వాహనాల తయారీలో పరస్పర సహకారం..

ప్రముఖ జపాన్ కార్ల తయారీ సంస్థలు హెూండా, నిసాన్ భాగస్వామ్యం దిశగా అడుగులేస్తున్నాయి. ఒక సంస్థ ఫ్యాక్టరీలో మరొక సంస్థ కార్లను ఉత్పత్తి చేసే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నాయని జపాన్ వార్తా సంస్థ క్యోడో శనివారం తెలిపింది. తద్వారా రెండు సంస్థల విలీనం అవకాశం ఉందని పేర్కొంది. ఇందులో భాగంగా నిస్సాన్ కంపెనీకి తన హైబ్రీడ్ వాహనాలను సరఫరా చేయనున్నదని సమాచారం.హెూండా కార్ల తయారీ సంస్థ జపాన్ లోనే రెండో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ. విలీనం జరిగితే హెూండా తర్వాత నిస్సాన్ కార్ల తయారీ సంస్థ ప్రపంచంలోనే అతి పెద్ద మూడో సంస్థగా నిలుస్తుంది. ఏటా టయోటా, ఫోక్స్ వ్యాగన్ కార్ల తయారీ సంస్థలు 74 లక్షల కార్లు విక్రయిస్తున్నాయి. తర్వాతీ స్థానంలో నిసాన్




నిలుస్తుంది. గత మార్చిలో ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధిలో సహకరించుకోవాలని రెండు సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. కానీ, ఇటీవలి కాలంలో నిసాన్ ఆర్థిక, వ్యూహాత్మక సమస్యల్లో చిక్కుకున్నది. నిసాన్, మిత్సుబిషి మోటార్స్ కలిసి తమ శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలని, పరస్పరం సహకారంతో ముందుకెళ్లాలని భావించామని, దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని హెూండా అధికార ప్రతినిధి పేర్కొన్నారు. హెూండాతో విలీనంపై స్పందించే విషయమై నిసాన్ నిరాకరించింది. మిత్సుబిషి మోటార్స్ లో నిసాన్ ప్రధాన వాటాదారు. బ్రిటన్ లోని నిసాన్ కార్ల ఫ్యాక్టరీని హెూండా ఉపయోగించుకోనున్నదని తెలుస్తున్నది.

# యాక్టివా 2025 వెర్షన్
## -గరిష్ఠ ధర రూ.94,422



ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హెూండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా..2025 ఏడాదికిగాను సరికొత్త యాక్టివాను పరిచయం చేసింది. రెండు రకాల్లో లభించనున్న ఈ యాక్టివా స్కూటర్ రూ.94,422, రూ.97,146 ధరతో లభించనున్నాయి. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. అడ్వాన్స్ ఫీచర్స్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే, బ్లూటూత్ కనెక్టివిటీ, నావిగేషన్, యూఎస్‌బీ టైప్-సీ చార్జింగ్ పోర్ట్ కూడా ఉన్నది. 123.92 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన సింగిల్-సిలిండర్‌తో తయారు చేసింది. ఈ సందర్భంగా హెూండా మోటర్‌సైకిల్ ఎండీ, సీఈవో త్సుత్సుము ఒటానీ మాట్లాడుతూ..వినియోగదారులు అభిరుచికి తగ్గట్టుగా యాక్టివా అప్‌డేటెడ్ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు

# జియో నుంచి అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్..

### 3 నెలల వ్యాలిడిటీ?

జియో కొత్త ప్లాన్‌లను తీసుకొచ్చింది. దీని కారణంగా వినియోగదారులు చాలా ప్రయోజనాలను పొందుతారు. ఈ అలాంటి కొన్ని ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. అలాగే, మీరు ఈ ప్లాన్‌ల నుండి ఎలా ప్రయోజనం పొందవచ్చో తెలుసుకుందాం. జియో ఈ ఏడాది రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను పెంచింది. చాలా మంది వినియోగదారులు జియోను విడిచిపెట్టడానికి ఇదే కారణం. కానీ ఇప్పుడు వినియోగదారులు చాలా ఇష్టపడే కొన్ని ప్లాన్‌లను తిరిగి తీసుకురావాలని ఆలోచిస్తున్నారు.

### జియో 899 రీఛార్జ్ ప్లాన్

జియో రూ. 899 రీఛార్జ్ ప్లాన్‌లో వినియోగదారులు 90 రోజుల వాలిడిటీని పొందుతారు. ఇందులో చాలా ఫీచర్లు ఉన్నాయి. యూజర్లకు 90 రోజుల వాలిడిటీ ఇస్తోంది. దీనితో పాటు, ఉచిత అన్‌లిమిటెడ్ కాల్స్,




వినియోగదారులకు రోజూ 100 SMS ల సౌకర్యం. వినియోగదారులు హై-స్పీడ్ 2 GB రోజువారీ డేటాను కూడా పొందుతారు. దీని ప్రకారం, వినియోగదారులు మొత్తం 180 GB డేటాను పొందుతారు. జియో నుండి వినియోగదారులు 20 అదనపు డేటాను పొందుతున్నారు. ఇందులో వినియోగదారులు మొత్తం 200 GB డేటాను పొందుతున్నారు.

### వినోదం, క్లౌడ్ స్టోరేజీ ప్యాక్

సబ్‌స్క్రైబర్‌లకు జియో ఎంటర్‌టైన్‌మెంట్ యాప్, సర్వీస్ అందిస్తుంది. ఇందులో జియో సినిమా, జియో టీవీ, జియో క్లౌడ్ యాక్సెస్ అందుబాటులో ఉంది. లైవ్ టీవీ ఛానెల్‌లు, కంటెంట్ టీవీలో అందుబాటులో ఉండగా క్లౌడ్‌లో స్టోరేజ్ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది. మీరు సినిమాల్లో సినిమాలు, వెబ్ సిరీస్‌లు, షోలను చూడవచ్చు.

### ఏ వినియోగదారులకు ఇది మొదటి ఆప్షన్

తక్కువ ధరలో గొప్ప ప్లాన్ కోసం వెతుకుతున్న వినియోగదారులు దానిని తమ జాబితాలో చేర్చవచ్చు. ఎందుకంటే రూ. 900 కంటే తక్కువకే మీకు కాలింగ్, డేటా, కంటెంట్‌కు యాక్సెస్ ఉంటుంది. వినియోగదారులకు ఇది చాలా మంచి ఎంపికగా ఉంటుంది.

# చాంపియన్స్ ట్రోఫీ సన్నాహాలు..
# పాక్‌కు ప్రత్యేక బృందాన్ని పంపిన ఐసీసీ

వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది పాక్ వేదికగా జరుగనున్నది. ఈ టోర్నీని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకారం తెలిపింది. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్షించేందుకు ఐసీసీ పాక్‌కు టీమ్‌ని పంపింది. అదే సమయంలో జనవరిలో జరుగనున్న ముక్కోణపు సిరీస్‌కు ముందు భద్రత, ఇతర ఏర్పాట్లను సమీక్షించేందుకు న్యూజిలాండ్ క్రికెట్ సైతం పాక్‌కు ఓ స్పెషల్ టీమ్‌ని పంపింది. పాకిస్తాన్‌తో పాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు ముక్కోణపు సిరీస్‌లో పాల్గొననున్నాయి. భద్రతా నిపుణుడు రెగ్ డికాసన్, న్యూజిలాండ్ ప్లేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి బ్రాడ్ రోడెన్ న్యూజిలాండ్ జట్టులో ఉన్నారు. వారంతా కరాచీ, లాహెూర్‌లో భద్రతా ఏర్పాట్లతో పాటు ఇతర సన్నాహకాలను సమీక్షించనున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచులన్నీ తటస్థ వేదికల్లో జరుగుతాయని ఐసీసీ ప్రకటించిన విషయం తెలిసిందే.ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్య హెూదాలో పాక్‌తో పాటు యూఏఈలో భారత్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ మేరకు ఐసీసీ, పీసీబీ




ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఫలవంతమయ్యాయి. హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెప్పిన పీసీబీ.. 2024 నుంచి 2027 వరకు జరిగే టోర్నీల్లో తాము కూడా భారత్‌లో పర్యటించమంటూ స్పష్టం చేయడంతో తటస్థ వేదికలపై నిర్వహణకు బీసీసీఐ సైతం అంగీకరించింది. ఈ క్రమంలో సన్నాహాలను సమీక్షించేందుకు ఐసీసీ పాక్‌కు ఒక బృందాన్ని పంపింది. ఐసీసీ బృందం లాహెూర్, రావల్పిండికి వెళ్లే ముందు కరాచీలోని నేషనల్ స్టేడియాన్ని సందర్శించింది. ఏదైనా పెద్ద టోర్నమెంట్‌కు ఐసీసీ బృందాలను పంపుతాయని ఓ పీసీబీ అధికారి పేర్కొన్నారు. ఐసీసీతో పాటు న్యూజిలాండ్ జట్టు కరాచీ, లాహెూర్, రావల్పిండిలోని స్టేడియం మరమ్మతు, పునరుద్ధరణ పనులపై సమీక్షించాయి. అయితే, చాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో స్టేడియాలను సిద్ధం చేసేందుకు పీసీబీ రూ.12 బిలియన్స్‌ని ఖర్చు

## స్పోర్ట్స్


# బీసీసీఐకి శ్రేయాస్ అయ్యర్ క్లియర్ మెసేజ్..
## 50 బంతుల్లో 10 సిక్సర్‌లతో సెంచరీ



ఈ ఏడాది ప్రారంభంలో సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి తనను తొలగించిన బీసీసీఐ కి శ్రేయాస్ అయ్యర్ ఓ క్లియర్ మెసేజ్ ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీ లో అద్భుత సెంచరీ ద్వారా ఈ మెసేజ్ పంపాడు. ముంబై జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన అయ్యర్.. కేవలం 50 బంతుల్లో సెంచరీ బాది తన జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపాడు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని నరేంద్రమోదీ స్టేడియం లో కర్ణాటక జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అయ్యర్ ఈ ఘనత సాధించాడు.కర్ణాటకతో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబైకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఏడు పరుగుల వద్ద వికెట్ పడింది. అయితే రెండో వికెట్‌కు ఆయుష్ మాత్రే (78), హార్దిక్ తమోర్ (84) 141 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి ముంబైకి బలమైన పునాది వేశారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (114).. శివమ్ దూబే (63) తో కలిసి 148 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే 36 బంతుల్లో ఐదు సిక్సులు, ఐదు ఫోర్‌లతో 63 పరుగులు చేయగా, అయ్యర్ 55 బంతుల్లో 10 సిక్సర్‌లతో 114 పరుగుల రాబట్టాడు. 50 బంతులకే సెంచరీ పూర్తిచేశాడు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు అయ్యర్ అద్భుత ప్రదర్శన బీసీసీఐకి క్లియర్ మెసేజ్‌గా చెప్పవచ్చు. సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో తనకు చోటు కల్పించాలని బీసీసీఐకి అయ్యర్ స్పష్టంగా సందేశం పంపినట్లయ్యింది. ఇదిలావుంటే ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో పంజాబ్ కింగ్స్ ఎలెవన్ ఫ్రాంచైజీ శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది.

# కోహ్లీ రెస్టారెంట్‌కు నోటీసులు

టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చిక్కుల్లో పడ్డాడు. ఫైర్ సేఫ్టీ విషయంలో సదరుశాఖ నుంచి ఎన్‌వోసీ లేని కారణంగా బెంగళూరు బృహత్ మహానగర పాలికె(బీబీఎమ్‌పీ) కోహ్లీకి చెందిన 'వన్8 కమ్యూన్' రెస్టారెంట్‌కు నోటీసులు జారీ చేసింది.ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా నోటీసులు ఇవ్వాల్సి వచ్చిందని బీబీఎమ్‌పీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. నోటీసులకు రెస్టారెంట్ యాజమాన్యం నుంచి ప్రతిస్పందన రాలేదని, ఏడు రోజుల్లోగా రాకపోతే లీగల్ యాక్షన్ తీసుకుంటామని బీబీఎమ్‌పీ అధికారులు పేర్కొన్నారు. చిన్నస్వామి స్టేడియం సమీపంలో ఆరో అంతస్తులో కోహ్లీ రెస్టారెంట్ నడుస్తున్నది.







# మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ఆర్మాక్స్ అత్యంత ప్రేక్షకాదరణ పొందిన నటీనటుల జాబితాను ప్రకటించింది. ఇందులో టాలీవుడ్ నుంచి ప్రభాస్ మోస్ట్ పాపులర్ నటుడిగా నిలవగా.. హీరోయన్లలో సమంత టాప్‌లో నిలిచింది.ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నవంబర్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్, అల్లు అర్జున్, షారుక్ ఖాన్, ఎన్టీఆర్, అజిత్ కుమార్, మహేశ్ బాబు, సూర్య, రామ్ చరణ్, అక్షయ్ కుమార్‌లు ఉన్నారు.ఇక హీరోయిన్‌లలో సమంత మొదటి స్థానంలో ఉండగా అలియా భట్ రెండో స్థానంలో ఉంది. వీరి తర్వాత నయనతార, సాయి పల్లవి, దీపికా పదుకొనే, త్రిష, కాజల్ ఆగర్వాల్, రష్మిక మందన్నా, శ్రద్ధా కపూర్, కత్రినా ఖైఫ్ ఉన్నారు.

# ఈ అందాల భామ టాలీవుడ్ కు దూరం అవుతుందా.?



చాలా మంది హీరోయిన్ తెలుగులో సినిమాలు చేసి ఆపై తమిళ్, హిందీ భాషల్లోనూ అవకాశాలు అందుకొని స్టార్స్ గా మారారు. కాగా కొంతమంది బాలీవుడ్ కు చెక్కేశాక తెలుగులో పూర్తిగా సినిమాలు తగ్గించారు. రీసెంట్ డేస్ లో రకుల్, తమన్నా కూడా బాలీవుడ్ పై ఎక్కువగా దృష్టి పెడుతూ టాలీవుడ్ లో జోరు తగ్గించారు. అంతకు ముందుకు కూడా చాలా మంది అందాల భామలు టాలీవుడ్ వదిలి బాలీవుడ్ కు వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ లిస్ట్ లోకి మరో ముద్దుగుమ్మ చేరుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది ఆ అమ్మడు. యంగ్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. కానీ ఇప్పుడు అంతగా అవకాశాలు అందుకోలేకపోతుంది. దాంతో బాలీవుడ్ కు చెక్కేయాలని డిసైడ్ అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరంటే..హీరోయిన్ గా సక్సెస్ కావడం అంత ఈజీ కాదు. ఎంతో మంది కుర్ర హీరోయిన్స్ ఇప్పటికీ స్టార్ డమ్ కోసం ఎదురుచూస్తున్నారు. అవకాశాలు వస్తున్న అదృష్టం కలిసి రాని భామల్లో రాశి ఖన్నా ఒకరు. ముందుగా ఈ చిన్నది బాలీవుడ్ లో సినిమాలు చేసింది. ఆతర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ వయ్యారి భామ. మొదటి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అలాగే అందం, నటన పరంగాను రాశీ ఖన్నాకు మంచి మార్కులు పడ్డాయిఇక రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. కానీ ఈ అమ్మడు అంతగా అవకాశాలు రావడం లేదు. దాంతో ఇటీవలే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేసింది. దాంతో ఇప్పుడు బాలీవుడ్ పైనే ఈ చిన్నది ఫఫోకస్ పెడుతుంది. దాంతో రాశీ ఖన్నా టాలీవుడ్ కు దూరం అవుతుంది అని అంటున్నారు కొందరు అభిమానులు. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటో షూట్స్ చేస్తున్నారు. ఇదంతా బాలీవుడ్ లో అవకాశాల కోసమే అని అంటున్నారు. మరి నిజంగానే ఈ అమ్మడు టాలీవుడ్ కు దూరం అవుతుందా లేదా అనేది చూడాలి.


# అలా అయితే ఎంత పెద్ద హీరో సినిమా అయినా నటించను.



మిల్కీ బ్యూటీ తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. ఎక్కువగా ఈ అమ్మడు బాలీవుడ్ పైనే ఫోకస్ పెడుతుంది. బాలీవుడ్ లో రీసెంట్ గా వెబ్ సిరీస్ లో నటించి మెప్పించింది తమన్నా. ఈ వెబ్ సిరీస్ లో బోల్డ్ గా కనిపించి ప్రేక్షకులను కవ్వించింది. నిజానికి 2005లో విడుదలైన హిందీ చిత్రం చంత్సా రోషన్ షెహ్రాతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇక తెలుగులో మంచు మనోజ్ హీరోగా నటించిన శ్రీ అనే సినిమాతో అడుగుపెట్టింది. ఆతర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన హ్యాపీడేస్ సినిమాతో క్రేజ్ తెచ్చుకుంది. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు క్యూ కట్టాయి. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి స్టార్ గా మారింది. తెలుగులో తమన్నా దాదాపు అందరు హీరోలతో కలిసి సినిమాలు చేసింది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల వరకు అందరితో తమన్నా ఆడిపాడింది. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ నటించి మెప్పించింది ఈ అమ్మడు. ఇక బాహుబలిలో ప్రభాస్ సరసన తన పాత్రతో తమన్నా పాన్-ఇండియన్ క్రేజ్ అందుకుంది. నటి తమన్నా భాటియా ప్రస్తుతం తమిళం, తెలుగు అలాగే హిందీల్లో పాన్-ఇండియన్ చిత్రాలలో నటిస్తోంది. తెలుగులో చివరిగా చిరంజీవి నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది.తమిళంలో ఇటీవల విడుదలైన బాక్ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. సుందర్ సి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో తమన్నాతో పాటు రాశి ఖన్నా, కోవై సరళ, యోగి బాబు, సంతోష్, వీటీవీ గణేష్ తదితరులు నటించారు. నేడు తమన్నా పుట్టిన రోజు ఈ సందర్భంగా తమన్నా గత ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఓ ఇంటర్వ్యూలో పెద్ద హీరోల సినిమాల్లో పాత్రకు ప్రాధాన్యత లేకపోయినా నటిస్తారా.? అన్న ప్రశ్నకు తమన్నా స్పందిస్తూ.. కథ సరిగా లేకపోతే ఎంత పెద్ద నటుడి సినిమా అయినా నటించనని స్పష్టంగా చెప్పింది. అలాగే ఆమె మాట్లాడుతూ.. కొన్ని సినిమాల్లో నటించడం ఇష్టం లేకపోయినా నటించాను.. కానీ తర్వాత ఆ సినిమా విజయం తన నిర్ణయం గురించి ఆలోచించేలా చేసిందని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది తమన్నా.. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది

## రామ్ చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు(%ణఅశ్రీ ఖుఉబ%) నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్– శంకర్ – దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. ”నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ” రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**